గుంతలు పడి..రాళ్లు తేలి

- అధ్వానంగా పలు రహదారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు


కంకర తేలి గుంతలు తేలిన బీటీ రోడ్డు

జైనథ్: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి వెళ్లే ఆర్అండ్బీ రోడ్డు గుంతలతో నిండిపోయింది. 353–బి జాతీయ రహదారి నుంచి గ్రామానికి మధ్య 5 కి.మీ దూరంలో విస్తరించిన ఉన్న ఈ రోడ్డు ప్రస్తుతం మట్టి రోడ్డు కంటే అధ్వానంగా మారింది. వాస్తవంగా జామ్ని, ఆనంద్పూర్ గ్రామాలను లక్ష్మీపూర్ మీదుగా కలుపుతూ ఈ రోడ్డు ఉండగా, లక్ష్మీపూర్ నుంచి 353–బి జాతీయ రహదారి వరకు కంకర తేలింది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గుంతల్లో నీళ్లు నిల్వ ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

అభివృద్ధికి నోచుకోని జామ్ని–ఆనంద్పూర్ రోడ్డు

జామ్ని నుంచి లక్ష్మీపూర్, 353 బీ జాతీయ రహదారి, దీపాయిగూడ, ఆనంద్పూర్ గ్రామాలను కలుపుతూ ఉన్న ఈ ఆర్అండ్బీ రోడ్డు ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోవడం లేదు. జామ్ని నుంచి ఆనంద్పూర్ వరకు దాదాపు 18 కి.మీ మేర విస్తరించిన ఉన్న రోడ్డు పరిస్థితి అధ్వానంగా తయారైంది. జామ్ని నుంచి లక్ష్మీపూర్ వరకు అయితే పూర్తిగా గ్రావెల్ రోడ్డు మాత్రమే ఉండటంతో ఈ వర్షాలకు బురదమయంగా మారడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. అయితే లక్ష్మీపూర్ నుంచి 353 బీ జాతీయ రహదారి వరకు 5 కి.మీ మేరకు రోడ్డు చాలా వరకు దెబ్బతింది. ముఖ్యంగా ఐబీ చౌరస్తా సమీపంలో భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు పట్టించుకుని రోడ్డుకు మరమ్మతు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్


చీరలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్

కైలాస్నగర్: మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని రణదేవేనగర్ కాలనీలో బుధవారం బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలకు చీరెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపడుచులకు ఇచ్చే కానుక వెలకట్టలేనిదన్నారు. క్రిస్మస్ కానుక, రంజాన్ గిఫ్ట్, బతుకమ్మ చీరెలు ఇలా అన్నివర్గాల వారు జరుపుకునే పండుగలకు ప్రభుత్వం తన వంతుగా కానుకగా ఇస్తోందన్నారు. అంతకు ముందు ఆయనకు కాలనీవాసులు మంగళ హారతులతో స్వాగతం పలికారు. మున్సిపల్ కమిషనర్ శైలజ, కౌన్సిలర్, కోవ రవి, పందిరి భూమన్న, మంగళ, కొండ గణేశ్ పాల్గొన్నారు.

పార్క్ నిర్మాణానికి భూమిపూజ

ఆదిలాబాద్రూరల్: ఆదిలాబాద్ శివారు ప్రాంతంలోని బేల్లూరి అయ్యప్ప ఆలయంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ బుధవారం పార్కు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ఆహ్లాద వాతావరణాన్ని కల్పించే దిశగా రూ. 20 లక్షల వ్యయంతో పార్కు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వార్డు కౌన్సిలర్ సాయి ప్రణయ్, అశోక్ స్వామి, వెంకన్న, వెనుగంటి ప్రకాశ్, ఆలయ కమిటీ సభ్యులు కుంబోజి సూర్యకాంత్, దాముఖ రవీందర్, గౌరు లక్ష్మణ్, తాంత్రి సాయికృష్ణ, నరేశ్ పాల్గొన్నారు.

ఘనంగా జంతు దినోత్సవం

నార్నూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జంతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు జీవశాస్త్రం అధ్యాపకుడు శివప్రసాద్ను సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కాంబ్లె బాలాజీ, అధ్యాపకులు వెంకటరమణ, నరేశ్, సుజాత, జలంధర్, వైష్ణవి, గజానంద్నాయక్, అడే కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

ఎండీఎం కార్మికుల రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

ఎదులాపురం: రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సభ్యుడు కుంటాల రాములు డిమాండ్ చేశారు. 15 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కార్మికులు స్థానిక బస్టాండ్ ఎదుట జాతీయ రహదారిపై బుధవారం రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పది నెలలుగా పెండింగ్లో ఉన్న బిల్లులు, గౌరవ వేతనాలు చెల్లించాలన్నారు. కాగా, రహదారి పొడవునా వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీసులు జోక్యం చేసుకుని కార్మికులను సముదాయించడంతో ఆందోళన విరమించారు. రాంబాయి, పుష్పలత, లక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

ప్రెషర్ కుక్కర్ల పంపిణీ


కుక్కర్లు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్రెడ్డి

బేల: అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరు కాంగ్రెస్కు ఓటేయాలని పార్టీ జిల్లా నాయకుడు కంది శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రంలోని గోవర్ధన్ గార్డెన్లో కేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ప్రెషర్ కుక్కర్లను తన సతీమణి కంది సాయి మౌనరెడ్డితో కలిసి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి పోషకాహారంతో ఉండే ఆహారం అందించాలనే ఉద్దేశంతో ప్రెషర్ కుక్కర్లు అందిస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ఎమ్మెల్యే జోగు రామన్నను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్, బ్లాక్ అధ్యక్షుడు గుండవార్ సంజయ్, మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, నాయకులు వాంఖడే వామన్, దేవ్తాళే విఠల్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు


తాంసిలో స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

తాంసి: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం స్పోర్ట్స్ కిట్లు, బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కిట్లను సర్పంచ్లకు పంపిణీ చేశారు. మహిళలకు చీరెలు అందజేశారు. ఎంపీడీవో భూమయ్య, తహసీల్దార్ లక్ష్మి, ఏపీఎం రవీందర్, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు సదానంద్, సర్పంచులు నర్సింగ్, వెంకన్న, కృష్ణ, యశ్వంత్, భారత్, శంకర్ తదితరులు ఉన్నారు.

తలమడుగు: స్థానిక రైతు వేదికలో ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ బుధవారం సర్పంచులకు స్పోర్ట్స్ కిట్లు, మహిళలకు బతుకమ్మల చీరెలు పంపిణీ చేశారు. ఎంపీపీ లక్ష్మి రాజేశ్వర్, మండల జెడ్పీటీసీ గణేశ్ రెడ్డి, ఎంపీడీవో రమాకాంత్, రావుల నారాయణ పాల్గొన్నారు.

'భారీ మెజార్టీతో గెలిపించాలి'

నేరడిగొండ: బీఆర్ఎస్ బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ను నియోజకవర్గ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బుధవారం నేరడిగొండలోని అనిల్ జాదవ్ నివాసానికి వచ్చిన ఆయనను శాలువతో సత్కరించారు. బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మొదటిసారిగా తన ఇంటికి వచ్చిన జోగు రామన్నను సన్మానించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో వివక్ష


మాట్లాడుతున్న జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య

బజార్హత్నూర్: ప్రతిపక్ష పార్టీల సర్పంచులు, ఎంపీటీసీలు గల గ్రామాల్లో ప్రభుత్వ పథకాల అమలులో వివక్ష చూపుతున్నారని ఎంపీపీ అజాడే జయశ్రీ పేర్కొన్నారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులు నత్తనడకన నడుస్తున్నాయని, గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు లేవని, రోడ్డు నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలన్నారు. గంగాపూర్ సర్పంచ్ ఆడే శ్రీరాం మాట్లాడుతూ మండలంలో 17 కొత్త పంచాయతీలకు పక్కా భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారన్నారు. మా గ్రామానికి నిధులు మంజూరు చేయలేదని ఆరోపించారు. వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు రోడ్ల సౌకర్యాలు లేవని, వంతెనలు నిర్మించలేదన్నారు. సమావేశంలో ఎంపీడీవో చౌహాన్ రాధ, ఏవో ప్రమోద్రెడ్డి, ఎంఈవో శ్రీకాంత్, ఎంపీవో మహేందర్రెడ్డి, సీడీపీవో సౌందర్య, పీఆర్ ఏఈ నర్సింగ్, ఏపీవో శ్రీనివాస్, ఏపీఎం గణేశ్, ఎంపీటీసీలు ఈశ్వర్, గజానంద్, లక్ష్మి, విజయ, మురళీమోహన్, సర్పంచులు లక్ష్మి, పరచ లావణ్య, కుర్మే నారమ్మ, కృష్ణ, మడవి ప్రకాశ్, అనిత పాల్గొన్నారు.

ఘనంగా రుషి పంచమి ఉత్సవాలు


రాంసింగ్బాబా ఆశీర్వాదం తీసుకుంటున్న భక్తులు


వాయిద్యాలు వాయిస్తున్న మథుర సమాజ్ పెద్దలు

ఇంద్రవెల్లి: మండలంలోని అందునాయక్తండా దుర్గాదేవి జ్వాలముఖి ఆలయంలో బుధవారం రుషి పంచమి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ నుంచే కాక మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి మథుర సమాజ్ భక్తులు తరలివచ్చి పూజలు చేశారు. అనంతరం ఆలయ మహారాజ్ రాంసింగ్బాబా ఆశీర్వాదం తీసుకున్నారు. మథర సమాజ్ భక్తులు చేసిన సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆలయంలో పెంబి జెడ్పీటీసీ జానుబాయి పూజలు చేశారు. ఈ ఉత్సవాలు గురువారం సాయంత్రం వరకు కొనసాగుతాయని రాంసింగ్బాబా తెలిపారు. వైస్ ఎంపీపీ పడ్వాల్ గోపాల్సింగ్, గ్రామపెద్దలు షెర్సింగ్, రాజునాయక్, రవినాయక్, సంతోష్ ఉన్నారు.

రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని నిరసన


రోడ్డు దుస్థితిని చూపిస్తున్న ఆదివాసీలు

ఆదిలాబాద్రూరల్: మావల మండలం వాఘాపూర్ పంచాయతీ పరిధిలోని కొలాంగూడకు వెళ్లేదారిలో గుంతలు పడ్డాయని వెంటనే మరమ్మతు చేపట్టాలని ఆదివాసీలు డిమాండ్ చేశారు. బుధవారం రోడ్డుపై నిరసన తెలిపారు. కొలాంగూడ గ్రామ పటేల్ కొడప లస్మన్న మాట్లాడుతూ రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని సర్పంచ్, ఎంపీటీసీకి పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. కలెక్టర్, ఐటీడీఏ పీవో స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరారు. లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కొలాంగూడ గ్రామ మహాజన్ చాకటి నాగోరావ్, గ్రామ ఆదివాసీ కొలాం గిరిజన యువజన సంఘం నాయకుడు కొడప కేశవ్రావ్, గ్రామస్తులు చాకటి రాము, ఆత్రం రవి, సిడాం లస్మన్న, చాకటి జలపతి, కొడప రాములు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మంత్రి కేటీఆర్ను కలిసిన ఉద్యోగులు

నేరడిగొండ: కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగులు రాష్ట్రమంత్రి కేటీఆర్ను నిర్మల్లో కలిసి సమస్యలను విన్నవించారు. కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగులు సమస్యల గురించి వివరించారు. ఉద్యోగ భద్రత, ఎంటీఎస్, రెగ్యులర్ చేయాలన్నారు. ఇదివరకే విద్యాశాఖ మంత్రి హామీ ఇవ్వడం జరిగిందని ఉద్యోగులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

పీవైఎల్ మహాసభ విజయవంతం చేయాలి

ఎదులాపురం: జిల్లాకేంద్రంలోని కుమ్రం భీమ్ భవన్లో ఈనెల 7న నిర్వహించే ప్రగతి శీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకుడు ఆత్రం వినోద్ కోరారు. జిల్లా కేంద్రంలోని కుమ్రం భీమ్ భవన్లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మహాసభకు యువకులు అధికసంఖ్యలో తలిరావాలని కోరారు.

భవన నిర్మాణ పనులు ప్రారంభం

తాంసి: మండల కేంద్రంలో రూ.5 లక్షలతో నిర్మించే గంగాపుత్ర సంఘం భవన నిర్మాణ పనులను సర్పంచ్ కృష్ణ, సంఘం పెద్దలతో కలిసి బుధవారం ప్రారంభించారు. నాయకులు సతీశ్, కిష్టన్న, మహేందర్, బాపన్న, పోచ్చన్న, స్వామి ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఎదులాపురం: ఆదిలాబాద్ ఐటీఐలో ఐదో విడత ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుజాత ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ ట్రేడ్లలో శిక్షణ పొందేందుకు అర్హత కలిగిన అభ్యర్థులు నెల 8వ తేదీ వరకు https://iti.telangana.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఈనెల 9, 10వ తేదీల్లో ఐటీఐ కళాశాలలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్న వాక్ ఇన్ అడ్మిషన్ ప్రక్రియకు నాలుగు పాస్ఫొటోలు, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని పేర్కొన్నారు. సీట్ అలాట్మెంట్ ఆన్లైన్ మెరిట్ ప్రకారం కేటాయిస్తారని తెలిపారు.

రేపు భూమిపూజ

ఇంద్రవెల్లి: జిల్లా కేంద్రంలోని ఆశోక బుద్ధవిహార్ ప్రాంగణంలో శుక్రవారం ఆశోక్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి భూమి పూజ ఉంటుందని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భీంరావ్ తెలిపారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట బుధవారం భూమి పూజ నిర్వహణ కరపత్రాలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే జోగురామన్నతోపాటు ప్రముఖులు హాజరవుతారని పేర్కొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

ఎదులాపురం: ఆదిలాబాద్లోని ప్రభుత్వ ఆర్ట్సఅండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ అనిత, అధ్యాపకులు ఉన్నారు.

ఎంటీఎస్ ఇచ్చే వరకు శాంతియుత నిరసన

ఎదులాపురం: తమకు ఎంటీఎస్ ప్రకటించి లిఖిత పూర్వక హామీ ఇచ్చే వరకు శాంతియుత నిరసన చేపడుతామని కేజీబీవీ, యూఆర్ఎస్ సిబ్బంది డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బుధవారం శాంతియుత నిరసన చేపట్టారు. ఎంటీఎస్పై స్పష్టత ఇచ్చే వరకు నిరసన కొనసాగిస్తామన్నారు.

నేడు ఆశల కలెక్టరేట్ ముట్టడి

కైలాస్నగర్: తమ సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్తో చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం కలెక్టరేట్ ముట్టడి చేపట్టనున్నట్లు ఆశ కార్యకర్తలు తెలిపారు. కలెక్టరేట్ ఎదుట గల సమ్మె శిబిరంలో ప్రమాదంలో మరణించిన గీత అనే ఆశ కార్యకర్త చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నవోదయకు ఎంపిక

బోథ్: మండల కేంద్రానికి చెందిన ద్యాగాల గంగయ్య కుమారుడు రిత్విక్ నవోదయ పాఠశాలకు ఎంపియ్యాడు. నాగబూషణం పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న రిత్విక్ ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎంపికైనట్లు హెచ్ఎం కిశోర్ తెలిపారు. రిత్విక్ను తల్లిదండ్రులతోపాటు, ఉపాధ్యాయులు అభినందించారు.

సొనాలలో కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

బోథ్: సొనాలను మండలంగా ప్రకటించి రోజులు గడుస్తున్నా ఇంకా కార్యాలయాలు ఏర్పాటు చేయడం లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. సొనాలలో బుధవారం వారు మాట్లాడుతూ పేరుకు మండలంగా ఏర్పాటు చేశారనే కాని, దాని ఫలాలు ప్రజలకు అందడం లేదన్నారు. చంటి, అనిల్ ఉన్నారు.

మర్లపెల్లిలో వైద్యశిబిరం

బోథ్: మర్లపెల్లిలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. రోగులకు వైద్యసిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ఎదులాపురం: సాయి వైకుంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్, మగ్గం, ఎంబ్రాయిడరీ శిక్షణలో మహిళలు శిక్షణ పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ట్రస్ట్ చైర్మన్ రవికిరణ్ అన్నారు. ట్రస్ట్లో బుధవారం అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి మూడు నెలలకు శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పద్మభూషణ్ రాజు మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న మహిళలు డ్రెస్ మేకింగ్ యూనిట్స్, మగ్గం, ఎంబ్రాయిడరీ యూనిట్ల ద్వారా స్వయం ఉపాధి పొందాలన్నారు.

నేడు వివేకానంద విగ్రహ ఆవిష్కరణ

ఎదులాపురం: జిల్లా కేంద్రంలోని డైట్ మైదానం ఎదుట నిర్మించబడిన 24 అడుగు వివేకానందం విగ్రహాన్ని గురువారం ఆవిష్కరిస్తున్న యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బాల శంకర్ కృష్ణ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్క్లబ్లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే జోగురామన్న, కలెక్టర్ రాహుల్రాజ్, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ హాజరై సాయంత్రం 6 గంటలకు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.

పశు వైద్యశాల తనిఖీ


రిజిస్టర్ను పరిశీలిస్తున్న కిషన్

తలమడుగు: మండలకేంద్రంలోని పశువైద్యశాలను జిల్లా పశు వైద్యాధికారి కిషన్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ మండలంలో గొర్రెల పంపిణీలో ఎంత మందికి పంపిణీ చేశారు..ఎందరు ఉన్నారని వివరాలను తెలుసుకున్నారు. జిల్లా టార్గెట్ 3,597 ఉండగా, 2328 మంది గొర్రెల సహకార సంఘం సభ్యులు డీడీ కట్టారని పశువైద్యాధికారి దూద్రామ్ రాథోడ్ తెలిపారు. సిబ్బంది స్వామి, అమీన్, ప్రశాంత్, రవి ప్రసాద్ ఉన్నారు.

అంగన్వాడీల ముందస్తు అరెస్ట్


పోలీసుల అదుపులో అంగన్వాడీలు

తాంసి: తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ అంగన్వాడీలు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. సమ్మెలో భాగంగా బుధవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అంగన్వాడీ ఉద్యోగులు వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. తాంసి, భీంపూర్ మండలాల్లో అంగన్వాడీ టీచర్లను తాంసి, భీంపూర్ పోలీస్ సిబ్బంది అరెస్ట్ చేశారు. తాంసి మండల అధ్యక్షురాలు సరితారెడ్డి, విజయలక్ష్మి, భాగీర్థ, విఠబాయి, నర్సమ్మ అరెస్ట్ చేసి ఎస్సై శివరాం పోలీస్ స్టేషన్కు తరలించారు.

ఆదిలాబాద్రూరల్: పట్టణం నుంచి అంగన్వాడీలు హైదరాబాద్కు వెళ్తున్న నలుగురు అంగన్వాడీలను బుధవారం దస్నాపూర్లో ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం వారిని స్టేషన్కు తరలించినట్లు మావల ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు.

భిక్షాటన చేస్తూ ఆశల నిరసన


నిరసన తెలుపుతున్న ఆశవర్కర్లు

ఇంద్రవెల్లి: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్తో ఆశవర్కర్లు చేపట్టిన సమ్మె పదో రోజుకు చేరింది. మండలకేంద్రంలో బుధవారం భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఆశవర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు కాంతబాయి, ఆశవర్కర్లు కనక తుల్సిబాయి, సుమిత్ర, జంగుబాయి, లక్ష్మిబాయి తదితరులు ఉన్నారు.

మహాపాదయాత్ర విజయవంతం చేయండి

ఇచ్చోడ: జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నుంచి ఈనెల 7న ప్రారంభమయ్యే విశ్వరూప మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అరెల్లి మల్లేశ్ కోరారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నాయకులతో కలిసి బుధవారం పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే శీతాకాల సమావేశంలో వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలని డిమాండ్తో వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ పాదయాత్ర చేపడుతారని తెలిపారు. ఈ యాత్ర నవంబర్లో హైదరాబాద్కు చేరుకుని, 4న హైదరాబాద్లో లక్ష మందితో విశ్వరూప మహాసభ ఉంటుందన్నారు. జిల్లా నుంచి కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు బరుకుంట సుభాష్, జిల్లా కార్యదర్శి జన్నారపు సాయి, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు సిరిసిల్ల భూమయ్య, మండల అధ్యక్షుడు చిట్టి రవి పాల్గొన్నారు.

క్లుప్తంగా

13 నుంచి క్రీడా పోటీలు

ఇచ్చోడ: మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఈనెల 13 నుంచి 15 వరకు 7వ జోనల్ క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్రావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ పోటీలు సజావుగా నిర్వహించడానికి వివిధ కమిటీలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో కామారెడ్డి, నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్రీడాకారులు పాల్గొంటారని వివరించారు.

కరపత్రం ఆవిష్కరణ


ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: జిల్లా కేంద్రంలోని ఆశోకబుద్ధ విహార్, కైలాస్నగర్లో ఈనెల 10 నుంచి 19వ తేదీ వరకు భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రామ్నేర్ శిబిరం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు దుండే సంతోష్కుమార్ తెలిపారు. మండలకేంద్రంలోని సామ్రాట్ ఆశోక్ బుద్ధవిహార్లో శ్రామ్నేర్ శిబిరం నిర్వహణ కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. శిబిరానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు గాయక్వాడ్ భారత్, నాయకులు ప్రదీప్, దివ్య, అంజలి, సత్యభామ, పంచశీల, జ్ఞాన్బాయి, దపతాబాయి, వైశాలి తదితరులు ఉన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

తాంసి: ఆయుష్మాన్ భవ వైద్యసేవల కోసం ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో ఆరోగ్యశ్రీ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని ఆరోగ్యమిత్ర దత్తాత్రి సూచించారు. భీంపూర్ మండలంలోని నిపాని, పిప్పల్కోటి, తాంసి(కె) గ్రామాల్లో బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో గ్రామసభ నిర్వహించి కార్డు కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. సర్పంచ్ రాజన్న, పంచాయతీ కార్యదర్శి అజయ్రెడ్డి, ఉప సర్పంచ్ జిట్ట నవీన్రెడ్డి తదితరులు ఉన్నారు.

'గిరిజన వర్సిటీ' ఇవ్వకపోవడంతో అన్యాయం


మాట్లాడుతున్న ప్రవీణ్కుమార్

ఇచ్చోడ: జిల్లాకు గిరిజన యూనివర్సిటీ ఇవ్వకపోవడంతో అన్యాయం జరిగిందని టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు కొట్టురి ప్రవీణ్కుమార్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉట్నూర్ కేంద్రంగా గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాలు ఉద్యమాలు చేపట్టిన ఫలితం లేకపోయిందన్నారు. జిల్లాకు యూనివర్సిటీ రాకపోవడం ఈ ప్రాంత ప్రజాప్రతినిధుల వైఫల్యమని ఆరోపించారు. సమావేశంలో నాయకులు పసుపుల సంతోష్, గొర్ల నరేందర్యాదవ్, బద్రీనాథ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ నవీన్ జయంతి


వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు

తాంసి: మండలంలోని పొన్నారి గ్రామానికి చెందిన స్వర్గీయ ఆర్మీ జవాన్ దాసరి నవీన్ జయంతిని పురస్కరించుకొని బుధవారం కుటుంబ సభ్యులు గ్రామస్తులు వేడుకలు నిర్వహించారు. ఆర్మీ జవాన్ నవీన్ స్మారకార్థం గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పూలమాల వేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. సర్పంచ్ అశోక్, వైస్ ఎంపీపీ రఘు, కుటుంబసభ్యులు స్వామి, ప్రవీణ్, పాఠశాల హెచ్ఎం రమణ, ఉప సర్పంచ్ నరేందర్రెడ్డిడ్ తదితరులు ఉన్నారు.

ఫొటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

ఇచ్చోడ: హైదరాబాద్లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్లో ఈనెల 6,7,8 తేదీల్లో నిర్వహించే ఫొటోగ్రాఫర్ల ఎక్స్పో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఎస్సై నరేశ్ బుధవారం ఆవిష్కరించారు. అనంతరం మండల ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. అంతకుముందు ఎస్సై నరేశ్ను సభ్యులు సన్మానించారు. మండల అధ్యక్షుడు మచ్చ అజయ్, ప్రధాన కార్యదర్శి చాకటి రమేశ్, కార్యదర్శి దుత్తర్వారి సుభాష్, కోశాధికారి ఎర్ర మహేశ్, సతీశ్, గణేశ్, వంశీకృష్ణ, రాకేశ్, సాయికిరణ్, గంగాధర్ పాల్గొన్నారు.